జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల నారాయణపేట
శనివారం 13 జూన్ 2026 ◆ పేజీలు : 6

## ఆర్గానిక్ వ్యవసాయ విస్తరణకు ప్రభుత్వం అండగా ఉంటుంది: యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, జూన్ 12 ( ప్రజాజ్యోతి బ్యూరో)** ఆర్గానిక్ వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించి రైతులకు అన్నివిధాలా సహాయసహకారాలు అందిస్తామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఏవీఎస్ కన్వెన్షన్‌హాల్‌లో పాలమూరు గోఆధార్ ఫార్మర్స్ మ్యూచువల్లి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో

మిగతా 2 లో...



# ఓటర్ల జాబితా పారదర్శకం

- ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అవసరం ఆ ఓటును కాపాడుదాం
- ప్రజాస్వామ్యం పద్ధతిలో ప్రజా సంక్షేమ పథకాలు
- కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే వంశీకృష్ణ.

**కొల్లాపూర్ జూన్ 12 ప్రజాజ్యోతి** కొల్లాపూర్ నియోజక వర్గంలో మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మంత్రి క్యాంపు కార్యాలయం ఆవరణలో బిఎల్ఏ తరగతుల శిక్షణ అవగాహన కార్యకర్తలకు వివరిస్తున్న మంత్రి ఎమ్మెల్యే. శుక్రవారం రోజు మంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కార్యకర్తలకు వివరిస్తున్న మంత్రి. నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వీధి వీధినా తిరిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ఎజెండాలో ఉన్న అభివృద్ధి ప్రవేశపెట్టిన పథకాల గురించి గ్రామాల్లో ప్రజలకు వివరించాలని మంత్రి మాట్లాడారు.కొల్లాపూర్ BLA శిక్షణా తరగతులలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ బూత్ స్థాయిలోనే విజయం దాగి ఉంది ప్రతి ఓటూ పారదర్శకంగా ఉండాలి. కొల్లాపూర్ నియోజక వర్గంలో నిర్వహించిన BLA తరగతుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి మరియు అచ్చంపేట ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపోటములను శాసించేది బూత్ లెవెల్ ఏజెంట్లే మన అధిష్ఠానం మన నాయకత్వం ఎంత కష్టపడినా క్షేత్రస్థాయిలో ఓటును కాపాడే బాధ్యత మీదే.ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైనది ఓటు హక్కు ఆ ఓటు హక్కును కాపాడటం దుర్వినియోగం కాకుండా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం.ఈ రోజు మనం ఒక ముఖ్యమైన సంకల్పం తీసుకోవాలి రాబోయే రోజుల్లో ప్రతి బూత్ పరిధిలో ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే నినాదాన్ని మనం క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి. చాలా మందికి సొంత గ్రామంలో ఒక ఓటు హైదరాబాద్ లాంటి పట్టణాల్లో లేదా

మిగతా 2 లో...

## రుణాలు అందించడంలో బ్యాంకర్లు చొరవ చూపాలి



- జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక
- పేట జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకం విడుదల

**నారాయణపేట ప్రతినిధి జూన్ 12 (ప్రజాజ్యోతి )** రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, స్వయం సహాయక సంఘాలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరు లో బ్యాంకులు( బ్యాంకర్లు ) చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఇక్కడి వీసీ హాల్ లో డీ సీ సీ ( డిస్టిక్ కన్సల్టేటివ్ కమిటీ) సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరం లో బ్యాంకుల ద్వారా చేపట్టిన రుణాల పురోగతిపై కలెక్టర్ సమావేశంలో సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యవసాయ, ఎం.ఎస్. ఎం.ఈ, విద్య, స్వయం సహాయక సంఘాల, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరు పై కేటగిరి వారీగా సమీక్ష జరిపారు. రుణాల మంజూరులో సిబిల్ స్కోర్ ను

మిగతా 2 లో...



## ఎస్సీ ఎస్టీ కేసులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి: మంత్రి వాకిటి శ్రీహరి



**నారాయణపేట ప్రతినిధి జూన్ 12 (ప్రజాజ్యోతి)** నారాయణ పేట జిల్లాలో ఎస్సీ ఎస్టీ కేసుల గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశించారు. శుక్రవారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రియాంక అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కులం అనే విద్వేషాన్ని రూపు మాపాలన్నారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ కేసులపై అవగాహన కల్పించి కేసులకు

మిగతా 2 లో...

## పేదల సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి, జూన్ 12 (ప్రజా జ్యోతి ) :** పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను, కల్వకుర్తి పట్టణానికి చెందిన 37 మందికి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 89 మంది లబ్దిదారులకు చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే అనేక ప్రజా ప్రయోజనకరమైన పనులను చేపట్టిందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహాలక్ష్మి పథకం), గృహ వినియోగదారులకు

మిగతా 2 లో...

# నూతన జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వాకిటి శ్రీహరి





**నారాయణ పేట ప్రతినిధి జూన్ 12 (ప్రజాజ్యోతి)** నారాయణ పేట జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐ డి ఓ సి ) పనులను రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక ,మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. కలెక్టర్ ప్రియాంక తో కలిసి భవనం మొత్తం తిరిగి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ లోని మీటింగ్ హాల్, మంత్రి ఛాంబర్, కలెక్టర్ ఛాంబర్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. కలెక్టరేట్ బిల్డింగ్ ప్రాంగణంలోనే హెలిపాడ్ ను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచన చేశారు. ఈ ఏడాది పంద్రాగస్టు వరకు భవన నిర్మాణం పూర్తి అయ్యి ఐ డి ఓ సి ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. చివరగా నూతన కలెక్టరేట్ సమీపంలోనే జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఇచ్చిన 7 ఎకరాల ప్రభుత్వ స్థలం గురించి డీఎస్పీ లింగయ్య తో మంత్రి ఆరా తీశారు. అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

- సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరి వినతి





**నారాయణపేట ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి** అప్పక్ పల్లి– కోటకొండ, కోయిలకొండ డబల్ రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని దీనివలన ప్రజలు అనేక ప్రమాదాలకు ,అనారోగ్యాలకు గురవుతున్నారని పశుసంవర్ధక, పాల ఉత్పత్తి, మత్స్య పరిశ్రమ, క్రీడలు & యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారికి సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామరెడ్డి మరియు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండమీది బలరాం తెలిపారు .శుక్రవారం రోజు వారు మంత్రిగారి కి నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో వినతిపత్రం అందజేస్తు మాట్లాడుతు రోడ్డు చాలా అత్యవసరమని తెలిపారు. దాదాపు 15 గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్నారని వందలాది వాహనాలు , వేలాది ప్రజలు ప్రయాణం చేస్తుంటారని తెలిపారు. ఒక ముఖ్యమైన రహదారిని నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో పెట్టడం ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు .తమరు తక్షణమే దృష్టి పెట్టి అసంపూర్తి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని కోరారు . అంబులెన్సులు అత్యవసర పరిస్థితిలో రోడ్డు వెంట వేగంగా వెళ్లలేని పరిస్థితి అన్నారు. ద్విచక్ర వాహనాలు ,ఆటోలూ తదితర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వాహనాలు మాటి మాటికి రిపేరుకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇపుడు వర్షాకాలంలో ఇంకా ఎక్కువ ఇబ్బంది అవుతుంధని ,రోడ్డుపై వెళ్లలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు గుండెగారి దస్తప్ప, బొమ్మను పాడ్ బాల్ రామ్, నరహరి , మల్లేష్ , తిమ్మప్ప, చుక్క గోవిందు సిపిఎం సోషల్ మీడియా నాయకులు సోఫీ మజార్ ఉసేన్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

- డీఈఓ సర్కులర్ జారీ.. జర్నలిస్టుల హర్షం
- విద్యాశాఖ అధికారికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ కృతజ్ఞతలు



**నారాయణపేట ప్రతినిధి, జూన్ 10 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందురాజులు సర్కులర్ జారీ చేశారు. ఈ నిర్ణయంపై జిల్లాలోని జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టులు సమాజానికి సమాచారాన్ని అందించే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజాసేవలో భాగస్వాములవుతున్నారని, వారి కుటుంబాలకు విద్యా పరంగా కొంత ఊరట కల్పించే ఉద్దేశంతో ఫీజు రాయితీ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయూ) జిల్లా కమిటీ ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు కె. నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ కన్వీనర్ రాజేష్, ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు నక్క శ్రీనివాస్, రాష్ట్ర డిజిటల్ మీడియా సభ్యులు రఘు గణప, ప్రచార కార్యదర్శి సురేష్, జర్నలిస్టు నాయకులు శ్రీనివాస్ తదితరులు డీఈఓను కలిసి సమస్యను వివరించారు. జర్నలిస్టుల పిల్లలలో ఒకరికి ఉచితం, మరొకరికి ఫీజులో 50 శాతం ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం రెయితీ ఉంటుందన్నారు. ఫీజు రాయితీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు సంఘం ప్రతినిధుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందురాజులు, జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించేలా సంబంధిత సర్కులర్‌ను జారీ చేశారు. అనంతరం ఆ సర్కులర్ ప్రతులను జర్నలిస్టు ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో స్పందించి సర్కులర్ జారీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందురాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల జిల్లాలోని అనేక మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గి, వారి పిల్లల విద్యాభ్యాసానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో కూడా ఇదే విధమైన సహకారం అందించాలని కోరుతూ విద్యాశాఖ అధికారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని జర్నలిస్టు ప్రతినిధులు, సభ్యులు డీఈఓ నిర్ణయాన్ని స్వాగతించారు.

## మాట నిలబెట్టుకున్న... మాజీ ఎమ్మెల్యే గువ్వల

- అగ్నికి ఆహుతి అయిన ఐదు డబ్బాల.. పునర్నిర్మాణం
- హర్షం వ్యక్తం చేసిన మద్దిమడుగు డబ్బాల బాధితులు





**నాగర్ కర్నూల్ జూన్ 12 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదరా మండలం మద్దిమడుగు ఆలయం వద్ద అగ్నికి ఆహుతి అయిన ఐదు డబ్బాల బాధితులకు.. గత నెలలో మాజీ ఎమ్మెల్యే మద్దిమడుగు గ్రామంలో సందర్శించి, బాధితులకు పదివేల రూపాయలు ఇచ్చి ఆదుకున్న విషయం విధితమే. కాగా మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గువ్వల బాలరాజ్ బాధితులకు నూతన డబ్బాలు నిర్మించి ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఆయన ఆదేశాల మేరకు బిజెపి శ్రేణులు శుక్రవారం డబ్బాలు ఏర్పాటు చేసి, బాధితులకు ఇవ్వడం జరిగిందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బాధితులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ కి మాటకు కట్టుబడి తమకు నూతన డబ్బాలు ఏర్పాటు చేసి, జీవన ఉపాధి కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు శంకర్ మాదిగ, పదరా మండలం బిజెపి శ్రేణులు బాధితులు తత్తర్లు ఉన్నారు.

## డిప్లొమా పూర్తి చేసిన 40 మంది డీలర్లకు సర్టిఫికెట్లు

- - వ్యవసాయ ఉత్పాదక డీలర్లకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించడమే లక్ష్యం



**మహబూబ్‌నగర్, జూన్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** వ్యవసాయ ఉత్పాదక డీలర్లను నైపుణ్యవంతమైన పారా ఎక్స్‌టెన్షన్ నిపుణులుగా తీర్చిదిద్దడంతో పాటు రైతులకు శాస్త్రీయ సలహాలు అందించే లక్ష్యంతో హైదరాబాద్‌లోని ' మేనేజ్ 'సంస్థ నిర్వహిస్తున్న డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 40 మంది డీలర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.మహబూబ్‌నగర్ రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మేనేజ్ ద్వారా నిర్వహించబడిన డి ఎ ఈ ఎస్ ఐ బ్యాచ్ 2024–25 (టిపినం.2969) కోర్సును పూర్తి చేసిన అభ్యర్థులకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పాదక డీలర్లకు శాస్త్రీయ అవగాహన కల్పించి రైతులకు సరైన సాంకేతిక సలహాలు అందించేందుకు ఈ కోర్సు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ ఉత్పాదక డీలర్లుగా పనిచేస్తున్న వారితో పాటు అగ్రి ఇన్‌పుట్ వ్యాపారం ప్రారంభించాలనుకునే గ్రామీణ నిరుద్యోగ యువత కూడా ఈ కోర్సులో చేరవచ్చని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎరువులు, పురుగుమందుల లైసెన్సులు పొందేందుకు లేదా పునరుద్ధరించుకునేందుకు డి ఎ ఈ ఎస్ ఐ డిప్లొమా సర్టిఫికెట్ తప్పనిసరిగా మారిందని వివరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి, రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ బి. వెంకటేష్ హాజరయ్యారు. కార్యక్రమంలో మాధవి (ఏడీఏ, ఎఫ్‌టీసీ), రాంపాల్ (ఏడీఏ–ఆర్, మహబూబ్‌నగర్), మీనా (ఏఓ, ఎఫ్‌టీసీ), శ్రీనివాస్ (ఏఓ, మహబూబ్‌నగర్ అర్బన్) పాల్గొన్నారు. కోర్సు పూర్తి చేసిన డీలర్లు మాట్లాడుతూ, డి ఎ ఈ ఎస్ ఐ శిక్షణ తమ వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఎంతో దోహదపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి రాజ్యాధికార సభ ఆహ్వాన పత్రిక అందజేత



**నారాయణపేట ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి )**శుక్రవారం నారాయణపేట జిల్లాలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారిని, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీదింటి శివవీర్ మంత్రి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో భువనగిరిలో జులై 5 తేదీన నిర్వహించనున్న "రాజ్యాధికార సభురభేరి" కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా సభ లక్ష్యాలు, తెలంగాణలో సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై చేపడుతున్న కార్యక్రమాల గురించి మంత్రికి వివరించారు. ఆహ్వాన పత్రికను స్వీకరించిన మంత్రి సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు మడివాల కృష్ణ, మక్తల్ మండల అధ్యక్షుడు ఉత్తమ భవంతు, మరియు టి ఆర్ పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## "బాల కార్మిక రహిత సమాజం మనందరి కల"

- ప్రభుత్వ చట్టాల గురించి తెలుసుకోవాలి
- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సమక్షంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం





**నారాయణపేట ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి )**నేడు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నారాయణపేటలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కాలేజీ లో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ప్రధాన న్యాయమూర్తి మరియు లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ శ్రీ బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ, లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా తదితర వాటిపై అవగాహన కల్పించారు. బాలలను పనిలో పెట్టుకోవడం బాల్య వివాహాలను చేయడం నేరమన్నారు.. బాల కార్మిక వ్యవస్థను నిర్మిలించేందుకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ఉందని అన్నారు. తమ పిల్లలను పనికి పంపించి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. మన చుట్టుపక్కల ఎక్కడైనా బాల కార్మికులను గుర్తిస్తే, వెంటనే చైల్డ్ లైన్ (1098) లేదా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం పోక్సో 2012 , ఇది 18 సంవత్సరాల లోపు పిల్లలకు లైంగిక వేధింపుల నుండి రక్షణ కల్పించడానికి ఉద్దేశించబడింది అని అవగాహన కల్పించారు. ఈనాటి యువతరం రేపటి దేశ భవిష్యత్తు. కానీ దురదృష్టవశాత్తు కొన్ని దురలవాట్లు మన యువతను దారి మళ్లిస్తున్నాయి. వాటిలో మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత తీవ్రమైనది, ప్రమాదకరమైనది. యువత మత్తుకు దూరంగా ఉండి జీవితంలో ఒక లక్ష్యం ఏర్పరచుకొని దానికి కోసం కృషి చేయాలి అని తెలిపారు. జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మి పతి గౌడ్ మాట్లాడుతూ న్యాయ సలహాల కోసము జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 15100 మీద అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కాలేజీ ప్రిన్సిపాల్ శేషమ్మ, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సామరస్యపూర్వకంగా కేసుల పరిష్కారం

- "నేను/మనం బాగుండాలి" అనే దృక్పథంతో రాజీ పడదాం
- జిల్లా ప్రధాన న్యాయ మూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు






**నారాయణపేట ప్రతినిధి జూన్ 12 ప్రజా జ్యోతి**

శుక్రవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జూన్ 20వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశింషి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బోయ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ.. త్వరితగతిన రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. లోక్ అదాలకు కక్షిదారులు రాజీ కుదుర్చుకోవడం వల్ల ఎటువంటి కోర్టు ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండదు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పరిష్కరించే కేసుల రకాలు: పెండింగ్లో ఉన్న క్రిమినల్, సివిల్ మరియు బ్యాంకు రుణాలకు సంబంధించిన వివాదాలు, ట్రాఫిక్ చలాన్లు, భూసేకరణ,మోటారు ప్రమాద క్లెయిమ్లు, బ్యాంకింగ్/రుణ వసూళ్లు, చెక్ బౌన్స్లు, వైవాహిక/కుటుంబ సమస్యలు మరియు చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు సాధారణంగా రాజీ చేసుకుని రాజి మార్గం ద్వారా చేసుకోవచ్చని న్యాయమూర్తి పరిష్కరించబడతాయి. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి కక్షిదారులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. కోపంలో తీసుకునే నిర్ణయాలు వివాదాలను పెంచుతాయి, ప్రశాంతంగా ఆలోచిస్తే పరిష్కారాలు దొరుకుతాయి "నేను/మనం బాగుండాలి" అనే దృక్పథంతో రాజీ పడడం లేదా క్షమించడం వల్ల జీవితంలో మనశ్శాంతి లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఈ. పి. కేసులను, ఎన్ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా చర్చించారు పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ ఆదాలత్లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. తదుపరి NBW కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండింగ్ లో ఉంటే త్వరగా ఎంక్వయిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయమన్నారు. ముందుగా గౌరవనీయులైన హై కోర్ట్ జడ్జ్ ఆదేశానుసారం ముందుగా జైలు లో ఉన్న ఖైదీల కేసులను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ డిఎల్ఎస్సె శ్రీమతి వింధ్య నాయక్, శ్రీ బి.మనోజ్ మరియు పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారి రాములు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తలు సమావేశం

**కొల్లాపూర్ జూన్ 12 ప్రజా జ్యోతి** కొల్లాపూర్ పట్టణ పరిధిలో ఉన్న మహబూబ్ ఫంక్షన్ హాల్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు పోలింగ్ బూతులు స్థాయి మరియు ఎస్ ఐ ఆర్ పై సన్నహక సమావేశం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.కొల్లాపూర్ నియోజక వర్గంలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని అడ్డుకున్న కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తున్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను అనవసరంగా పోలీస్ స్టేషన్లో తీసుకెళ్లి కొడుతున్న దాఖలాలు.నా తమ్ముళ్ళపైన అక్రమ కేసులని సోషల్ మీడియాలో మా పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే వాళ్లను బెదిరించడం, హన్ని గమనిస్తున్నాం ప్రతిదీ గుర్తుపెట్టుకుంటాం వడ్డీతో సహా మాఅధికారం వచ్చిన తర్వాత గౌరవంతో మర్యాదతో తిరిగిచెల్లించే బాధ్యత నాది పని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఏమయ్యాయి అని గ్రామా లో మా పార్టీ కార్యకర్తలు ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము అలివి కాని హామీలు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతుంటే చూస్తూ ఉండదు,భారత రాష్ట్ర సమితి పార్టీ ఉండదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో మా పార్టీ కార్యకర్తలను పార్టీలు మారండి పార్టీలు మారకపోతే మీపై కేసులు పెడతాం అని భయాందోళనకు గురి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. గ్రామాలలో మా కార్యకర్తలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని న్ని ఓం చేయకుండా నా ప్రాణం ఉన్నంతవరకు పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకుంటానని అదేవిధంగా కార్యకర్తలు గ్రామాలలో ఎలాంటి సమస్యలకైనా,అధైర్య పడకుండా గులాబీ జెండాను హర్షన్న ను అంటిపెట్టుకొని ఉన్న ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది వివరించారు.ఇప్పుడున్న నాయకులు వాళ్లు చేసిన అభివృద్ధి కి దీటుగా మనం కరోనాతో ఇబ్బందిపడిన పరిపాలించిన రెండున్నర సంవత్సరాలలోనే ఎంతో అభివృద్ధి చేసి చూపెట్టాం.కాంగ్రెస్ అక్రమాలను అవినీతిని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించండి రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీవే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ. కొల్లాపూర్ బిఆర్ఎస్ కార్యకర్తల ధైర్యానికి నేను సెల్యూట్ చేస్తున్నాను అక్రమ కేసులు బనాయించి పోలీసు బండి పొద్దుగాల మీ ఇంటి ముందు వచ్చిన నా జెండా బి ఆర్ ఎస్ మా నాయకుడు కేసీఆర్ అని నిలబడ్డ మీ ధైర్యానికి మీరు ఎన్ని కేసులు పెట్టుకుంటే పెట్టుకోండి వచ్చేది మా ప్రభుత్వం కెసిఆర్ సర్కారే అన్న మీ ధైర్యానికి నా సెల్యూట్ ఒకప్పుడు నేను కొల్లాపూర్ వస్తే తెల్ల బట్టలు వేసుకున్నోళ్లు చాలామంది కనబడ్డారు ఇవాళ చూస్తే చాలా తక్కువ మంది కనిపిస్తున్నారు, ఎక్కడ పోయారు వారు ఇక్కడికి వచ్చారు చేసుకోవాల్సింది చేసుకున్నారు హర్ష ను ఎంత బద్నాం చేయాలనో అంత చేసి మల్ల ఇంకో పార్టీకి పోయారు. వాళ్లు సీజన్ పక్షులు లాగా ఎక్కడ వాతావరణం చల్లగా ఉంటే అక్కడ వాలిపోతారు, ఈరోజు నా తమ్ముడు హర్ష నీకు ఒక మాట చెప్తా మనం ఓడిపోయిన పర్లేదు ఈరోజు మన కష్టాలలో మన వెంట ఉన్న మన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకో.మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.కొల్లాపూర్ కు పట్టిన శని మంత్రి కృష్ణారావు వనపర్తి జిల్లా ప్రజలు మాకు ఒక్కసారే అవకాశం ఇస్తే వనపర్తి జిల్లాను రూపురేఖలు మార్చి చూపించాం కానీ కొల్లాపూర్ ప్రజలు మీకు ఎన్ని సార్లు అవకాశం ఇచ్చిన అభివృద్ధి పై మీకు చిత్తశుద్ధి లేదు, మాట్లాడితే గత పాలకులు అని మాట్లాడే కృష్ణారావు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో మీరే కదా అధికారంలో ఉన్నది.గతంలో వారు కేసీఆర్ గురించి వారు చేసిన అభివృద్ధి గురించి మాట్లాడిన వీడియో చూపిస్తూ ప్రజలను ఎలా మభ్యపెట్టి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో గత పాలకులు అని మాట్లాడే నాయకులు గతంలో కూడా వారే కదా అధికారంలో ఉన్నది,ఓటుకు నోటు కేసులో అడ్డాగా గొరికిన దొంగలే.ఈ రోజు సీఎం గా ఉన్నారు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కేసులకు భయపడే పరిస్థితి లేదు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు పని చేయాలి, 2002 తర్వాత ఇప్పుడు ఓటర్ లిస్ట్ సవరణ జరుగుతుంది దీనిని జాగ్రత్తగా చూడాలి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూసుకోవాలి, కార్యక్రమంలో. మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# ఇందిరమ్మ గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- **నిర్మాణాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**
- **రెండో విడత లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి**

**అచ్చంపేట జూన్ 12 (ప్రజాజ్యోతి)** మన్ననూరు రైతు వేదికలో గృహ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాల్లో నాణ్యత, పారదర్శకత, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని అమ్రాబాద్ మండలం మున్ననూరు గ్రామంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ప్రత్యక్షంగా పరిశీలించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవసహాయం, ఇన్‌చార్జి జిల్లా హౌసింగ్ పిడి గోపాల్ నాయక్‌తో కలిసి లబ్ధిదారులకు మంజూరైన గృహాల వద్దకు వెళ్లి నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మున్ననూరులో సెమీ వాల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న గృహాలను సందర్శించిన కలెక్టర్, నిర్మాణ నాణ్యత, పనుల వేగం, సాంకేతిక ప్రమాణాలు, లబ్ధిదారులకు అందుతున్న సహకారం తదితర అంశాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి ఇంటి నిర్మాణం చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులకు స్పష్టం చేశారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, గృహ నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు, నిర్మాణ సామగ్రి లభ్యత, ఆర్థిక సహాయం, సాంకేతిక మార్గదర్శకాలపై వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో మరింత పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ప్రతి ఇంటి నిర్మాణం నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. సెమీ వాల్ టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో నాణ్యమైన గృహాలను నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ సాంకేతిక విధానం వల్ల నిర్మాణ వ్యయం తగ్గడమే కాకుండా గృహాల బలపాటు, మన్నిక కూడా పెరుగుతుందని తెలిపారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, శాశ్వత నివాస వసతి కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం మన్ననూరు రైతు వేదికలో అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో మంజూరైన 3,500 ఇందిరమ్మ గృహాల నిర్మాణ పురోగతి, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణాల ప్రస్తుత స్థితి, పనుల పురోగతి, ఎదురవుతున్న సాంకేతిక మరియు పరిపాలనా సమస్యలు, నిర్మాణ సామగ్రి అందుబాటు, లబ్ధిదారుల భాగస్వామ్యం వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....., అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గృహ నిర్మాణాల్లో జాప్యానికి తావు లేకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకాలు, సలహాలు అందించాలని ఆదేశించారు. నిర్మాణాలకు సంబంధించిన సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం ద్వారా పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణం కేవలం ఒక సంక్షేమ కార్యక్రమం మాత్రమే కాదని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే సామాజిక బాధ్యతగా అధికారులు భావించాలని కలెక్టర్ తెలిపారు. సొంత ఇంటి కలను నెరవేర్చడం ద్వారా వేలాది కుటుంబాల జీవితాల్లో స్థిరత్వం, భద్రత, గౌరవం తీసుకురావచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలపాలని అధికారులకు సూచించారు.

రెండో విడత ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 20వ తేదీలోగా లబ్ధిదారుల పూర్తి వివరాలను కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి నిజంగా అర్హులైన కుటుంబాలను గుర్తించాలని, ఎంపిక ప్రక్రియలో ఎలాంటి వివక్ష లేదా అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ముఖ్యంగా గ్రామాల్లో ఇప్పటికీ పూరిగుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల వివరాలను ప్రత్యేకంగా సేకరించి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ ఇందిరమ్మ గృహ పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, హౌసింగ్ శాఖ సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**కొల్లాపూర్ జూన్ 12 ప్రజా జ్యోతి** పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల వేతనాలు చెల్లించాలి బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ హెల్త్ కార్డులు ఇవ్వాలి.జె వెంకటరమణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లాకార్యదర్శి.మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివవర్మ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి జె వెంకటరమణ లు మాట్లాడుతూ. మున్సిపల్ కార్మికులకు గత రెండు మూడు నెలల నుండి జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే వేతనాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే గత సంవత్సరం ఏప్రిల్ నుండి పిఎఫ్ డబ్బులు కార్మికులకు చెల్లించడం లేదన్నారు కార్మికులకు బట్టలు సబ్బులు నూనెలు రోడ్లు ఊడ్చడానికి చీపుర్లు బ్లౌజులు మాస్కులు పారలు గడ్డపారలు గొడ్డన్లు గంపలు చెప్పులు బూట్లు ఇతర శానిటేషన్ పరికరాలు గత రెండున్నర సంవత్సరాల నుండి ఇవ్వడం లేదన్నారు కార్మికుల యొక్క సొంత డబ్బులు పెట్టి పరికరాలు తెచ్చుకొని పనిచేస్తున్న పరిస్థితి కొల్లాపూర్ మున్సిపాలిటీలో నెలకొన్నది రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళిక పేరుతో గొప్పలు చెప్తా ఉంది తప్ప కనీసం పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వడంలో పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు వాటర్ మాన్లు కంప్యూటర్ ఆపరేటర్లు ఇతర కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల యొక్క సమస్యల్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసారని వారు ప్రభుత్వాన్ని తప్పుపట్టారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులందరినీ పర్మనెంట్ చేస్తామని అనేక హామీలు ఇచ్చిందన్నారు కానీ నేడు ఏ ఒక్క హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కార్మికులను సమీకరించి దశల వారి ఉద్యమాలను నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు కార్యక్రమంలో .ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు కే సాయికుమార్, కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు సంజీవ్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జె వెంకటరమణ, రాము, రమేష్, లోకేష్, నాగలక్ష్మి , కురుమయ్య, శివ, నజియా, రఘు, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లిలో '99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక' ముగింపు కార్యక్రమం



**వడ్డేపల్లి జూన్ 12(ప్రజా జ్యోతి)**:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం ముగింపు సందర్భంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.మంజుల మాట్లాడుతూ,99 రోజుల ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ప్రజల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు.అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మున్సిపల్ సిబ్బందిని చైర్‌పర్సన్ సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు.అలాగే సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని కోరుతూ యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శాంతినగర్ ఎస్సై నాగశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకరమైన వ్యసనమని అన్నారు.ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండి వాటి నిర్మూలనకు సహకరించాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మూడో వార్డు కౌన్సిలర్ వెంకట్రామన్ చిన్ని మాట్లాడుతూ,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.ఐదో వార్డు కౌన్సిలర్ ఎన్.యుగంధర్ రెడ్డి ప్రజల భాగస్వామ్యంతో వార్డు అభివృద్ధి మరింత మెరుగుపడిందని పేర్కొన్నారు.ఏడో వార్డు కౌన్సిలర్ ఎస్.విజయభాస్కర్ మాట్లాడుతూ,పారిశుద్ధ్యం,పచ్చదనం,ప్రజా సేవల మెరుగుదలలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషించిందన్నారు.తొమ్మిదో వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి సూరి మాట్లాడుతూ,ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు,కో–ఆప్షన్ సభ్యులు,ఎస్సై,పోలీసు సిబ్బంది,బీఎల్వోలు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ఆయా వార్డుల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటకొండ రోడ్డును పూర్తి చేయాలి

- **శివ వీర రెడ్డి , తెలంగాణ రాజ్యాధికార పార్టీ ( టి ఆర్ పి) రాష్ట్ర కార్యదర్శి**

**నారాయణపేట ప్రతినిధి జూన్ 12 (ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివ వీర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మడివాల కృష్ణ లు సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో కలిసి పెండింగ్లో ఉన్న కోటకొండ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ చేపట్టిన 15 నా పాదయాత్రకు, 16 న మహాధర్నకు,17 న రాస్తా రోకో మా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తుందని ప్రకటించారు. ప్రత్యక్షంగా ఈ కార్యక్రమంలో మేము పాల్గొంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ లో చిన్న చిన్న రోడ్లు కూడా డబల్ రోడ్డు గా మారి చాలా తొందరగా రోడ్లు పూర్తవుతున్నాయి కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా వెంటనే చెల్లిస్తున్నారు. నారాయణపేట నియోజకవర్గం లో మాత్రం రోడ్లను పూర్తి చేయటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఒకే జిల్లాలో రెండు నియోజకవర్గాలకు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నది. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ లాగా నారాయణపేట కొడంగల్ ను చూసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రకటించి, అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడం పెండింగ్ పనులు చేయకపోవడం మంచి పద్ధతి కాదన్నారు. వెంటనే రోడ్డు పనులు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో రోడ్డు పనులు పూర్తి చేయకపోతే మేము కూడా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము, డివిజన్ కార్యదర్శి కె కాశీనాథ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ




జిల్లా నాయకులు బి.యాదగిరి, జయలక్ష్మి , చెన్నారెడ్డి, రాము ,రామకృష్ణ, బాలకృష్ణ,బి నరసింహ, అంజి,నారాయణ, హాజీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి తాళం ప్రభుత్వం నిద్రలో?

- సౌకర్యాల లేమితో గద్వాల జిల్లా గ్రంథాలయంలో పాఠకుల ఆందోళన – మద్దతుగా



**గద్వాల (ప్రజా జ్యోతి) జూన్ 12:** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు జ్ఞాన మందిరంగా ఉండాల్సిన గద్వాల జిల్లా గ్రంథాలయం సమస్యల నిలయంగా మారిందని పాఠకులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో శుక్రవారం గద్వాల జిల్లా గ్రంథాలయానికి తాళం వేసి నిరసన చేపట్టారు.ఆందోళనకు మద్దతు తెలిపిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రంథాలయాల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని విమర్శించారు.చిన్న చిన్న గదుల్లో 20 మందికి పైగా పాఠకులు చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొనిందని, ఫ్యాన్లు,కుర్చీలు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని అన్నారు.ముఖ్యంగా మహిళా పాఠకులకు తగిన బాత్రూమ్ సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఉన్న మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో వాటిని ఉపయోగించే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.99 రోజుల ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు కనిపించడం లేదు"అని కురువ పల్లయ్య ఆరోపించారు. గ్రంథాలయంలో దుమ్ము, బూజు పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నప్పటికీ, అధికారులు స్పందించడం లేదని విమర్శించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ నోటిఫికేషన్లు విడుదలచేయాలని,గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు దానయ్య,గ్రంథాలయ పాఠకులు బండారి అభిషేక్,మాధవ్,కిరణ్, నటరాజ్,చక్రవర్తి,రాము,కృష్ణ,శ్యామల,ప్రియదర్శిని,లక్ష్మి ,పల్లవి,మానస, మధుప్రియ,భద్రీనాథ్, అమృత్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లాపురంలో కలకలం మిషన్ భగీరథ నీటిలో కుళ్లిన విషపు పాముల అవశేషాలు!

- నల్లాల ద్వారా వచ్చిన పాముల ఎముకలు భయాందోళనలో గ్రామస్తులు



**అలంపూర్ డివిజన్ ప్రజా జ్యోతి జూన్ 12:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.గ్రామంలోని కొన్ని ఇళ్లకు నల్లాల ద్వారా వచ్చిన నీటిలో కుళ్లిపోయిన విషపు పాముల అవశేషాలు,ఎముకలు బయటపడినట్లు గ్రామస్తులు ఆరోపించారు.ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన నెలకొంది. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాల్సిన మిషన్ భగీరథ వ్యవస్థలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి నీటి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించాలని, నీటి నిల్వ ట్యాంకులు, పైప్‌లైన్లను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని డిమాండ్ చేస్తున్నారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటిని తాగేందుకు ప్రజలు భయపడుతున్నారని, చిన్నారులు,వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనపైఉన్నతాధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు."ప్రజల ప్రాణాలతో చెలగాటమా..? తాగునీటిలో విషపు పాముల అవశేషాలు ఎలా వచ్చాయి? అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ఈ ఘటనకు సంబంధించి అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## వారాంతపు మార్కెట్ యార్డ్ ను సద్వినియోగం చేసుకోవాలి



- పేట లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పునః ప్రారంభించిన కలెక్టర్

**నారాయణ పేట ప్రతినిధి జూన్ 12 (ప్రజా జ్యోతి)** వారాంతపు మార్కెట్ యార్డ్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కోరా రు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ (సమీకృత మార్కెట్) యార్డును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం సమీకృత మార్కెట్ యార్డులో వివిధ రకాల సేంద్రీయ కూరగాయలు పండ్లు పూల ఉత్పత్తులు ఆహార ధాన్యాలు మహిళా సంఘాల ఉత్పత్తులు రాగి లడ్డూలు జనపనార సంచులు మట్టి కుండలు మట్టి ఆభరణాలు పచ్చళ్ళు వెదురు ఉత్పత్తులు చేనేత చీరలు హస్తకళ ఉత్పత్తులు కళాకారుల కుమ్మరి ఉత్పత్తులు జనపనార తదితర వస్తువుల స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించటానికి ముఖ్య ఉద్దేశ్యం నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయాన్ని వినియోగంలోకి తీసు కురావడంతో పాటు జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పండించిన పంట ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడానికి అని తెలిపారు. సేంద్రీయ ఎరువులు తయారీ వాటి ప్రదర్శన అమ్మకాలు స్థానిక ఉత్పత్తులకు ప్రో త్సాహం కల్పించడంతో పాటు ఆన్ లైన్ ద్వారా అమ్మకాలు జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వ యం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారు చేసే ఉత్పత్తులు వాటిని ప్రజలు ఆదరించేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారం లో ఒక శుక్రవారం ఇక్కడి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయంలో ఆయా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని, జిల్లా ప్రజలు వారంతపు మార్కెట్ ను ఉపయోగించుకుని రసాయనాలు లేని ఆహార ఉత్పత్తులు కొని ఆరోగ్యా న్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ కమిషనర్, డిఆర్డిఏ , హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో ప్రతి శుక్రవారం ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేయించి మహిళా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వెంకట్ రాములు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,హార్టికల్చర్ అధికారి సాయిబాబా,పుర కమీషనర్ శంకర్, మార్కె ట్ చైర్మన్ శివారెడ్డి, పుర వైస్ చైర్ పర్సన్ మంజుల, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,వార్డు కౌన్సిలర్ కందేన్ పల్లి సత్యమ్మ,కౌన్సిలర్ భరత్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షు రాలు అరుంధతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బండి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.











## అలంపూర్ మాంటేశ్వరి ప్రైవేటు పాఠశాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్
- జిల్లా స్థాయి విద్యాధికారులకు లంచాలు ఇచ్చి స్కూల్లో జరుగుతున్నటువంటి అక్రమాల విషయాలను బయటకు రాకుండా చూస్తున్నారు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ 12:** అల్లంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల కేంద్రంలోని మాంటేశ్వరి ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు బి.నరసింహ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు డిమాండ్ చేశారు.శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి ఆర్.అశోక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మాంటేశ్వరి పాఠశాలలో అనేక అక్రమాలు జరుగుతున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు పాఠశాల యాజమాన్యం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారై ఉండటంతో, ఉద్యోగ అవకాశాల్లో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తూ తెలంగాణకు చెందిన ఉద్యోగులను కార్మికులను వివక్షకు గురిచేస్తున్నారని విమర్శించారు.పాఠశాలలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఇన్‌చార్జిలను నియమించి తెలంగాణ ఉద్యోగులను వేధిస్తున్నారని స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ఆరోపించారు.ఇప్పటికే పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు,కార్మికులను చిన్నచిన్న కారణాలు చూపి విధుల నుంచి తొలగిస్తున్నారని తెలిపారు.అలాగే స్థానిక విద్యార్థులకు ప్రవేశాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని,ప్రతి ఏడాది ఇష్టానుసారంగా ఫీజులు పెంచి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.పాఠశాలలో స్టేషనరీ దుకాణం నిర్వహిస్తూ వ్యాపారం చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.విద్య హక్కు చట్టం (ఆర్టిఈ) ప్రకారం 25 శాతం సీట్లు పేద, అట్టడుగు వర్గాల విద్యార్థులకు ఉచితంగాకేటాయించాల్సి ఉన్నప్పటికీ,ఆ నిబంధనలను అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు.పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు,కార్మికులతో రోజుకు 14 గంటలపాటు పనిచేయిస్తూ వెట్టి చాకిరీ చేయిస్తున్నారని వారికి పీఎఫ్,ఈఎస్ఐ,ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు.పాఠశాల నిర్వహణకు అనుమతి తీసుకుని, అనధికారికంగా వసతి గృహం (హాస్టల్) నిర్వహిస్తున్నారని గత ఏడాది ఆ వసతి గృహంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. వసతి గృహంలో అనేక అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ,జిల్లా స్థాయి విద్యాధికారులకు లంచాలు ఇచ్చి విషయాలు బయటకు రాకుండా చూస్తున్నారని విమర్శించారు.అనుమతులు లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్న పాఠశాలయాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,విధుల నుంచి తొలగించిన ఉద్యోగులు,కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యోగులకు గౌరవం, ప్రాధాన్యత కల్పించకపోతే పాఠశాల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు మాంటేశ్వరి పాఠశాల వ్యవహారాలపై ప్రత్యేక దృష్టిసారించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి అయ్యప్ప,గంగన్న, బాధితులు జి.శేఖర్, ఆర్.రత్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.